అధికారులు జవాబుదారీగా ఉండాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కృష్ణకాలనీ, జూలై 8 : ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 68 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాకు సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు, అలాగే జిల్లాలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో నోడల్ అధికారులను నియమించుకోవాలన్నారు. తహసీల్‌లో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే అక్కడే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి దరఖాస్తులపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. పరిష్కరించిన దరఖాస్తుల సమగ్ర నివేదికలతో హాజరుకావాలని అధికారులను ఆదేశించారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి జిల్లాలోని ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3 వరకు పంపాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణల్లో తమ ప్రతిభను చాటేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. ఆవిష్కరణకు సంబంధించి 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణకు సంబంధించిన 4 ఫొటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100 678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందన్నారు. వాటిలో మొదటి షార్ట్‌లిస్ట్ తర్వాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేసున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈ వో విజయ లక్ష్మి, డీపీఆర్వో శ్రీనివాస్, డీఆర్‌డీవో నరేశ్, డీపీవో నారాయణరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యాన అధికారి సంజీవరావు, సీపీవో శామ్యూల్, సంక్షేమ అధికారి అవంతి, పీఆర్ ఈఈ దిలీప్, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

కృష్ణకాలనీ : దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

దరఖాస్తులు తీసుకుంటున్న ఎస్పీ

కృష్ణకాలనీ, జూలై 8: ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలీస్ అధికారులు, సి బ్బంది పనిచేయాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో ప్రజల నుంచి 19 వినతులను ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఆయన ఆయా స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ప్రజాదివస్ ఫిర్యాదులు ఎన్ని పరిష్కార మయ్యాయో రిపోర్ట్ ఇవ్వాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థులపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

ప్రజావాణికి పోటెత్తిన రైతులు.. భూ సమస్యలపై 75 దరఖాస్తులు

మహదేవపూర్, జూలై 8 : తహసీల్ ఆవరణలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భూ సమస్యల పరిష్కారానికి మండలంలోని రైతులు పోటెత్తారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి భూసమస్యలపై సుమారు 75 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తెలిపారు. సత్వర పరిష్కారానికి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంఘానికి జాతీయస్థాయి గుర్తింపు రావడం గర్వంగా ఉంది

చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ చైర్మన్ వామన్‌రావు, నాయకులు

మహదేవపూర్, జూలై 8 : 1981-82 లో స్థాపితం అయిన సహకార సంఘం అంచెలంచెలుగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఆనందంగా ఉందని పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో ప్రజా ప్రతినిధులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి ఐదు గుంటల స్థలం కేటాయించడంతో పాటు సంఘ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన మాజీ ఎంపీపీ బన్సోడ రాణీ బాయి, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీటీసీలు మంచినీళ్ల దుర్గయ్య, రేవెళ్లి మమత, చల్ల రమాదేవి, ఆకుతోట సుధాకర్‌ను పాలకవర్గ సభ్యులు సన్మానించారు. అనంతరం బ్యాంకింగ్ సేవా రంగంలో రైతులకు ఉత్తమ సేలవందించినందుకు పీఏసీఎస్‌కు జాతీయ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ నుంచి ఎక్స్‌లెన్స్ అవార్డు వచ్చిన నేపథ్యంలో మాజీ చైర్మన్ వామన్, నాయకులు వరప్రసాద్, పలువురు చైర్మన్, పాలక వర్గాన్ని సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డు పొందాలని ఆకంక్షించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, సీనియర్ నాయకులు కోట సమ్మయ్య, అశోక్, పాలక వర్గ సభ్యులు చీర్ల తిరుపతిరెడ్డి, పంతంగి సుమన్, చీర్ల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

మారేడుగొండ చెరువుకట్టకు మరమ్మతులు చేయాలి

వెంకటాపూర్, జూలై 8 : మారేడుగొండ చెరువుకట్టకు మరమ్మతులు చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్యా జంపన్న కోరారు. మండలంలోని భూర్గుపేట లోని మారేడుగొండ చెరువును సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టతెగి ఏడాది కావస్తున్నా మరమ్మతులు ఇప్పటివరకు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. దాదాపుగా 460 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయన్నారు. రైతులు ఇప్పటికే రెండు పంటలు నష్టపోయారని, ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచినా మంత్రి సీతక్కకు రైతుల గోడును విన్నవించుకున్నా కనీసం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. జిల్లాలోని ఉన్నాతాధికారులు, మంత్రివర్యులు, ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాం డ్ చేశారు. లక్ష్మీదేవిపేట మాజీ ఉపసర్పం చ్ అజ్మీరా హరీశ్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యాయ కుడు రాహుల్‌నాయక్, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, శ్రీకాంత్, రమేశ్ పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన

అంబేద్కర్ సెంటర్లో కురుస్తున్న వర్షం

కృష్ణకాలనీ/ కాటారం, జూలై 8: భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు కాటారం మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ప్రారంభమైన వాన ఏకధాటిగా సాయంత్రం వరకు పడింది. జిల్లా కేంద్రంలోని రోడ్లు జలమయమయ్యాయి. జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. కాటారం మండలం ధన్వాడ వద్ద పిడుగుపాటుతో 33 కేవీ విద్యుత్ తీగెలు తెగిపోయాయి. దీంతో ధన్వాడ, దేవరాంపల్లి, శంకరాంపల్లితో పాటు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తీగెలు తెగిపడిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మరో రెండు, మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పడంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేస్తున్నారు. కాగా, వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో సూచించారు. వాగులు దాటకుండా నియంత్రణ పాటించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, చెట్లుతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఏదైనా సహాయానికి ఎంపీడీవో లేదా ఎమ్మార్వో కార్యాలయాల్లో సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికెట్స్ పోయినవి

★కరుణాకర్ పేద్ది, S/o. దివంగత వెంకటయ్య, వ: 47 సం.లు, మొత్కులగూడెం (V), జమ్మికుంట (M), కరీంనగర్ (D), ఆనేను తేది: 9-6-2024, ఆదివారం రోజు ఉ. 11:00 గం.లకు కాజీపేట్ నుండి హనుమకొండ బస్టాండ్‌కి ఆటోలో వెళుతున్న క్రమంలో నా బ్యాగులో ఉన్న నా యొక్క పోస్టు గ్రాడ్యుయేట్‌కి సంబంధించిన TC and Bonafide సర్టిఫికెట్స్ మిస్ అయ్యాయి. ఎవరికైనా దొరికితే దయచేసి ఈ నెం. 8886611112 కి కాల్ చేయండి.
NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఎల్ వోసీ అందజేత

మల్హార్, జూలై 8 : మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మంథని సమ్మయ్య తొంటి మార్పిడి సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య సాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.80 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎల్ వోసీ పత్రానికి కుటుంబ సభ్యులకు అందించారు.

బొగత జలపాతం వద్ద రక్తదాన శిబిరం

వాజేడు, జూలై 8 : బొగత జలపాతం వద్ద సోమవారం వెంకటాపురం మండలానికి చెందిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు చిడెం సాయిప్రకాశ్ ఆధ్వర్యంలో ఎఫ్ ఆర్‌వో చంద్రమౌళి సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జలపాతం వద్ద పనిచేస్తున్న సిబ్బందితో పాటు, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి గ్రామాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. వీరి వద్ద నుంచి 20 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు ఇచ్చినట్లు నిర్వాహకుడు సాయిప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ గొంది నారాయణ, ఎఫ్‌బీవో కవిత పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న బొగత సిబ్బంది, స్థానిక యువకులు

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ టీఎస్ దివాకర

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ములుగురూరల్: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు 46 దరఖాస్తులను అందించారని తెలిపారు. ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, డీఎవో విజయ చంద్ర, సివిల్‌సప్లై మేనేజర్ రాంపతి, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలతో పాటు తహసీల్దార్, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి ఇన్నోవేటర్ తయారు కావాలి

ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని కలెక్టర్ దివాకర అన్నారు. సోమవారం ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలతో పాటు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

శక్తి క్యాంటీన్ పరిశీలన..

కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్ పనులను కలెక్టర్ దివాకర పరిశీలించారు. నేడు మంత్రి సీతక్క చేతుల మీదుగా క్యాం టీన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

దీక్ష చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కృష్ణకాలనీ, జూలై 8 : బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీశ్‌కుమార్, నూకల చంద్రమౌళి, సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం బొగ్గ బ్లాకుల వేలాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగాయి. సోమవారం కేటీకే ఓసీ- 3 అండర్ గ్రౌండ్ ప్రాజెక్ట్ ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో దీక్షల్లో పాల్గొనగా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీశ్‌కుమార్, చంద్రమౌళి, సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ 60 బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్నదన్నారు. అందులో భాగంగానే తెలంగాణ నుంచి శ్రావణపల్లి బ్లాక్‌ను వేలం వేసేందుకు పూనుకున్నదని తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌లో వేలంపాట వేయడం సిగ్గుచేటన్నారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్, బ్రాంచ్ నాయకులు ఫిట్ సెక్రెటరీ ఎల్ శంకర్, ఓసీ-3 ఫిట్ సెక్రటరీ ఎస్ కృష్ణారెడ్డి, పీ మహేందర్‌రావు, సుంకరి శీను, నరేశ్, ఈపీ మహేందర్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

అడిషనల్ డీఆర్డీవో వసుమతి

చిట్యాల, జూలై 8 : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టికి సాధించాలని అడిషనల్ డీఆర్‌డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ వసుమతి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. శానిటేషన్‌పై దృష్టి సారించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంతేకాకుండా వనోమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో రామకృష్ణ, ఏపీవో అలీంపాషా పాల్గొన్నారు.

పని చేసిన వారికే గుర్తింపు..

కృష్ణకాలనీ, జూలై 8 : పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వారికి రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందని బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మారావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డిలు అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించడంలో కార్యకర్తలు, నాయకులు క్రియాశీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. నాయకులు మురళీధర్‌గౌడ్, పాపన్న, రామచంద్రారెడ్డి, రాజమౌళిగౌడ్, పార్లమెంట్ కన్వీనర్ కుమార్, కో కన్వీనర్ ప్రసాద్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి, కోకన్వీనర్ రవి కిరణ్ పాల్గొన్నారు.

పుట్ట మధును సన్మానిస్తున్న నాయకులు

పుట్ట మధుకు సన్మానం

మల్హార్, జూలై 8: పెద్దపల్లి జడ్పీ చైర్మన్‌గా పుట్ట మధు పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ నాయకులు ఆయనను సన్మానించారు. సోమవారం మంథని రాజగృహంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బూడిద మల్లేశ్, ఉపాధ్యక్షుడు మేడగాని సంబయ్య ఆయనను కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యూబ్ ఖాన్, సమ్మయ్య పాల్గొన్నారు.

10లోపు దరఖాస్తు చేసుకోవాలి

కృష్ణ కాలనీ, జూలై 8: భూపాలపల్లి ఏరియా పరిసర, ప్రభావిత ప్రాంతాల్లోని యువకులకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హు స్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు పదో తరగతి పాసై హెవీ గూడ్స్ వెహికల్ డ్రై వింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మూడేళ్ల అనుభవంతో 18 నుంచి 35 ఏండ్ల వయసు గల వారు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలను వర్తిస్తాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10 లోపు సింగరేణి ఎంవీటీసీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 15వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందన్నారు.

కొండచిలువ పట్టివేత

పట్టుకున్న నాగరాజు

చిట్యాల, జూలై 8 : మండలంలోని దూత్‌పల్లిలో పులి తిరుపతి ఇంటి సమీపంలో 7 అడుగుల కొండచిలువను సోమవారం అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. తిరుపతి ఇంటి బాత్రూం వద్ద కొండచిలువ కనబడడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది అక్కడకు చేరుకొని కొండ చిలువను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇలాంటి పాము లు కనబడితే తమకు సమాచారమివ్వాలన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా ఎస్పీ శబరీష్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ శబరీష్

ములుగురూరల్, జూలై 8 : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పీ పీ శబరీష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్-10 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలనకు పోలీస్ అధికారులు, చైల్డ్‌వెల్ఫేర్, లేబర్, ఎడ్యూకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో జిల్లాలో ములుగు, ఏటూరునాగారం సబ్‌డివిజన్ పరిధిలో రెండు టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18 ఏండ్లలోపు పిల్లలు తప్పిపోయిన వారు, కిరాణం, మెకానిక్ షాపుల్లో, హాస్టళ్లలో పనిచేస్తూ వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం లేదా? స్టేట్ హోంకు పంపించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే ప్రజలు 1098 లేదా 100కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డీఎస్పీ రాములు, డిడబ్ల్యూవో స్వర్ణలత లేనినా, సీడబ్ల్యూసీ చైర్మన్ వసుధ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఓంకార్, రమాదేవి, ఎస్సై మస్తాన్, పోలీసులు, డీసీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ఏటూరునాగారం, జూలై 8: గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు వెంటనే పరిష్కరించాలని ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఏపీవో వసంతరావు పాల్గొని వినతులు స్వీకరించారు. మండలంలోని రమణక్కపేటకు చెందిన మేడ పుష్పమ్మ, మండలంలోని చెల్పాక గ్రామానికి చెందిన సమ్మక్క, రొయ్యూరు గ్రామానికి చెందిన తాటి హ నుమయ్య అటవీహక్కుల చట్టం కింద పత్రాలు, రైతుబంధు ఇప్పించాలని కోరారు. మండలంలోని గుమ్మడిదొడ్డికి చెందిన రాందాసు పట్టాదారు పాస్ పుస్త కం ఇప్పించాలని, ఇదే మండలానికి చెందిన రవి బోరు, కరెంట్‌లైను ఇప్పించాలని కోరారు. కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఆలం కృష్ణ రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నవించారు. దర్బార్‌లో డీడీ పోచం, ఈఈ వీరభద్రం, ఏవో దామోదర్ స్వామి, వివిధ శాఖలకు చెందిన అధికారులు శ్రీధర్, జబ్బార్, కొండల్‌రావు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్లు లేకుంటే చర్యలు తప్పవు

చిట్యాల, జూలై 8 : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం చిట్యాల సర్కిల్ పరిధిలోని నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల, రేగొండ, గణపురం, టేకుమట్ల, మొగుళ్లపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేని, ట్యాంపరింగ్ నంబర్ ప్లేట్లు వాడుతున్న 76 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు చెప్పారు. ప్రభుత్వం సూచించిన పద్ధతిలో నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని, తప్పుడు నంబర్ ప్లేట్లు పెట్టడం, ట్యాంపరింగ్ చేయడం, ఫ్యాన్సీ డిజైన్లలో రాయించినా వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో చిట్యాల ఎస్సైలు శ్రవణ్ కుమార్, షాఖాన్, రేగొండ ఎస్సైలు రవికుమార్, శ్రీలత, గణపురం ఎస్సైలు సాంబమూర్తి, లాల్, టేకుమట్ల ఎస్సై ప్రసాద్, మొగుల్లపల్లి ఎస్సై అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులకు ఐదు మెడల్స్

ఏటూరునాగారం, జూలై 8 : హైదరాబాద్‌లోని పుల్లల గోపిచంద్ అకాడమీలో ఈ నెల 7,8 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలకేంద్రానికి చెందిన క్రీడాకారులు పాల్గొని ఐదు మెడల్స్ సాధించినట్లు కోచ్ కుమారస్వామి తెలిపారు. సంజన, దేవయ్య, వైష్ణవి దేవీ స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లోని వివిధ విభాగాల్లో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. మెడల్స్ సాధించిన ము గ్గురిని అథ్లెటిక్స్ క్రీడల జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, నాగరాజు, రమేశ్ అభినందించారు.

మెడల్స్ సాధించిన క్రీడాకారులు

గ్రూప్ వన్ మెయిన్స్‌కు పల్లవి ఎంపిక

గాజుల పల్లవి

వెంకటాపూర్, జూలై 8 : మండలంలోని పాపయ్యపల్లి గ